రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

### దోమల నివారణకు ప్రత్యేక చర్యలు : చైర్మన్



చెరువులో ఆయిల్ బాల్స్ వేస్తున్న చైర్మన్ కొండల్ రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 8, ప్రభాతవార్త:** దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడలోని మిరాలం కుంట, బంధం కుంట చెరువుల్లో దోమల నివారణకుగాను ఆయిల్ బాల్స్ వేసే కార్యక్రమాన్ని ఆదివారం చైర్మన్ చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దోమల నివారణకుగాను ప్రతి ఒక్క రు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు. తడి పొడి చెత్తను వేరు చేసి చెత్తబండిలోనే వేయాలని అన్నారు. చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, నాయకులు జితేందర్ నాయక్, సూపర్‌వైజర్ గాంధారి అశోక్ పాల్గొన్నారు.

### క్రీడల్లో యువత రాణించాలి : మాజీ ఎమ్మెల్యే



క్రీడాకారులకు ఆల్‌ది బెస్ట్ తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

**షాద్‌నగర్, జనవరి 8, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండలం దూసకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన సీపీఎల్ 8 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ నేటి సమాజం లో యువతకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరు క్రీడల్లో సహితం రాణించాలని ఆయన యువతకు సూచించారు. క్రీడలు ఆడటం వల్ల ఆరోగ్యం, ఉల్లాసం, ఆత్మస్థైర్యం పెంపొందుతాయని ఆయన అన్నారు. అనంతరం క్రీడాకారులతో కరచలనం చేసి ఆల్‌ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మురళీధర్‌రెడ్డి, ఎంపీటీసీ యాదయ్య, రమేష్, చందుయాదవ్ పాల్గొన్నారు.

# కంటి వెలుగును విజయవంతం చేయాలి

## విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి




కంటి వెలుగు అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**వికారాబాద్, జనవరి 08, ప్రభాతవార్త:** జిల్లాలో నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు ప్రోత్సహించి విజయవంతం చేయాలని విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం పై జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పి.సునీత రెడ్డి, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, సురభి వాణిదేవి, శాసన సభ్యులు కొప్పుల మహేష్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, కాలే యాదయ్య, జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మలతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లాలో ఈ నెల 18 ుంచి 100 రోజుల పాటు నిర్వ హించనున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వ యంతో పనిచేసి పెద్ద మొత్తంలో విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్ర మాన్ని చేపట్టి వృద్ధులకు,పేద, మధ్యతరగతి ప్రజలకు కంటి పరీక్ష లు నిర్వహించి మందులు, కంటి అద్దాల ు అందజేయడం గొప్ప విషయమన్నారు. అవసరాన్ని బట్టి శస్త్ర చికిత్సలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో జిల్లా పంచాయతీ, డిఆర్డిఒ, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, ఐకెపి సంఘాలు బుజ స్తంభాలపై వేసుకొని పని చేయాలని ఆమె కోరారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని మానవతా దృక్పథంతో పనిచేయాలని, ఇది ఒక వరం లాంటిదని మంత్రి అన్నారు. గ్రామాల్లో నిర్వహించే శిబిరాలపై సర్పంచులు ప్రత్యేకమైన దృష్టి సారించి త్రాగునీరు, మరుగుదొడ్లు ఇతర మౌలిక సదుపాయాల ు కల్పించి సహకారం అందించాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాలు, చౌకధర దుకాణాల వద్ద కంటి వెలుగు శిబిరాలు నిర్వహించే సమాచారాన్ని ముందస్తుగా తెలిసే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. కంటి వెలుగు కార్యక్రమం గతంలో కంటే పకడ్బందీగా నిర్వహించాలని, ఏ గ్రామాల్లో ఎప్పుడు శిబిరాలు నిర్వహిస్తున్నది ముందస్తుగానే తెలియపరచి ప్రణాళిక బద్ధంగా విజయవంతం చేయాలని తెలిపారు. ప్రజల్లో ఎటువంటి అపోహలు లేకుండా ప్రజా ప్రతినిధులు నివృత్తి చేస్తూ కంటి పరీక్షలకు ప్రోత్సహించాలని ఆమె పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలో నిర్వహించే కంటి వెలుగు శిబిరాల నిర్వహణపై ఈ నెల 12 లోపు మండల స్థాయి, గ్రామపంచాయతీ, మున్సిపల్ పరిధిలలో సమన్వయ సమావేశాల ు ఏర్పాటు చేసుకొని ఆయా కార్యక్రమాల ు రూపొందించుకోవాలని మంత్రి సూచించారు. మున్సిపల్ పరిధిలో రోజుకు 400 కంటి పరీక్షలు, గ్రామాల్లో 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు ఇప్పటికే 40 వేల కంటి అద్దాలు అందుబాటులో ఉన్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో 42 వైద్య బృందాలతో 566 గ్రామాల్లో, 97 మున్సిపల్ వార్డులలో 100 రోజులపాటు పని దినాలలో కంటి వెలుగు శిబిరాల ు నిర్వహిం చి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, డీఎంహెచ్ఓ పాల్వాన్ కుమార్, జడ్పీ సీఈవో జా నకిరెడ్డి, డీపీఓ తరుణ్‌కుమార్, డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి, డిసి ఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీడీవోలు, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.



విజేత జట్టుకు ట్రోఫీ అందజేసిన డిఎస్పీ శేఖర్‌గౌడ్

## ఉత్సాహంగా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

### పోలీస్ వర్సెస్ ప్రెస్..విన్నర్‌గా పోలీస్ టీం, రన్నర్‌గా ప్రెస్ టీం

**తాండూరు, జనవరి 8, ప్రభాతవార్త :** ప్రతి యేడాది వలే నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తాండూరులో పోలీస్, ప్రెస్‌ల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా జరిగింది. ఈ మ్యాచ్‌లో విన్నర్‌గా పోలీస్ జట్టు విజయం సాధించగా, రన్నర్‌గా ప్రెస్ జట్టు నిలిచింది. ఆదివారం తాండూరులోని సెంట్‌మార్క్స్ స్కూల్‌లో నిర్వహించిన క్రికెట్ మ్యాచ్‌లో ముఖ్య అథితిగా తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ హజరయ్యారు. పోలీస్ టీంకు సీఐ రాజేందర్‌రెడ్డి, ప్రెస్ టీంకు రామకృష్ణ(సాక్షి) కెప్టన్‌గా వ్యవహారించారు. ముందుగా టాస్ గెలిచిన ప్రెస్ జట్టు పోలీస్ జట్టుకు బ్యాటింగ్ అప్పగించింది. పోలీస్ జట్టు నిర్ణిత 16 ఓవర్లలో 10వికేట్లు కోల్పోయి 121 పరుగు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన ప్రెస్ జట్టు 15.5 ఓవర్లలో అన్ని వికేట్లు కోల్పోయి 78 పరుగులు మాత్రమే సాధించింది. ప్రెస్ జట్టు ఆట ప్రారంభంలోనే తడబడి వెనవెంటనే వికేట్లు కోల్పోవడంతో మిడిలార్డర్‌లో దిగిన బాట్సమెన్‌లు నిలదొక్కుకొని ఆటను ముందకు తీసుకువెళ్లారు. దీంతో ప్రెస్ జట్టు 78 పరుగులకే ఆల్‌ఔట్ అయింది. పోలీసు జట్టు విజయం సాధించింది. మ్యాచ్‌లో ఉత్తమ బౌలర్‌గా వెంకటేష్ (పోలీస్) 5 వికేట్లు తీయగా మ్యాన్ ఆఫ్‌ద మ్యాచ్ అవార్డు దక్కింది. ఉత్తమ బ్యాట్స్ మెన్‌గా నవీన్ (ప్రెస్) అత్యధికంగా 33పరుగులు చేశాడు. ఈ కార్యక్రమంలో తాండూరు పట్టణ, రూరల్ సిఐలు రాజేందర్‌రెడ్డి, రాంబాబులతో పాటు సీనియర్ జర్నలిస్టులు శెట్టి రవిశంకర్, శ్రీనివాస్‌చారి, వేణుగోపాల్‌రెడ్డి, లింగేష్, వాసు, నర్సింహారెడ్డి, రాంచందర్, భీసేన్‌రావు తదితరులు పాల్గొని మ్యాచ్‌ను తిలకించారు. ముగింపు కార్యక్రమంలో డిఎస్పీ శేఖర్‌గౌడ్ చేతుల మీదుగా విజేత, రన్నర్ జట్లకు ట్రోఫీలతో పాటు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిద మండలాల ఎస్ఐలు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కట్టమైసమ్మ దేవాలయ జాతర ఉత్సవాలు



అమ్మవారి పల్లకిసేవలో పాల్గొన్న రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు

**తాండూరు, జనవరి 8, ప్రభాతవార్త:** తాండూరు పట్టణంలోని గుమాస్తానగర్‌లో వెలసిన శ్రీ కట్టమైసమ్మ దేవాలయ జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జాతర ఉత్సవాలలో భాగంగా ఉదయం నుంచే దేవాలయంలో ఆమ్మ వారికి ప్రత్యేక అలంకరణతో పూజా కార్యక్రమం, అభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసి పోయింది. ఉత్సవాలలో భాగంగా వివిద ప్రాంతాలనుంచి మహిళలు ఆలయానికి బోనాలతో ఊరెగింపుగా తరలివచ్చారు. భక్తులు వైభవంగా బోనాల కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అదే విదంగా కోరిన కోర్కెలు నెరవేరాలని ఆలయం చుట్టు ప్రదక్షణలు చేశారు. అంతకుముందు ఆలయ కమిటి, భక్త బృదం ఆద్వర్యంలో అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. పురవీదుల గుండా అమ్మవారి పల్లకి సేవ శోభాయమానంగా కొనసాగింది. మరోవైపు ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు పట్టణానికి చెందిన వివిద పార్టీల నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వ్యాపారులు తదితరులు ఆలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్‌పటేల్, వార్డు కౌన్సిలర్ మాంకాల్ రాఘవేందర్ తదితరులు అమ్మవారిని దర్శించుకొని ఆలయంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి పల్లకిసేవలో పాల్గొన్నారు. ఆలయ కమిటి ప్రతినిధులు, దేవాలయ భక్త బృందం, భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్

## ఘనంగా గుట్టల మల్లన్న జాతర

### దర్శించుకున్న బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**మేడ్చల్, జనవరి 8. ప్రభాతవార్త :** గుట్టల మల్లన్న దేవుడు ప్రజలను ఆయురారోగ్యాలతో కాపాడాలని మాజీ మంత్రి, హుజూ ర్‌నగర్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. మేడ్చల్ మండల పరిధిలోని రాయిలాపూర్, గిర్మాపూర్ గ్రామాల మధ్యలో గల గుట్టల మల్లన్న జాతర ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి యేటా జనవరి నెలలో రెండో ఆదివారం నిర్వహించే గుట్టల మల్లన్న జాతర కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. రాయిలాపూర్, గిర్మాపూర్, బండమాదారం, నాగులూర్ గ్రామానికి చెందిన వందలాది మంది ప్రజలు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆయా పార్టీలకు చెందిన ప్రముఖ రాష్ట్ర, జిల్లా నాయకులు, స్థానిక నేతలు పాల్గొన్నారు. అందులో ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌తో పాటు బీఆర్ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాజశేఖర్‌రెడ్డి, జిల్లా రైతు సమితి అధ్యక్షుడు నందారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, రాష్ట్ర నాయకుడు మోహన్‌రెడ్డి పలువురు దర్శించుకున్నారు. ఇందులో భాగంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ మొక్కులు తీర్చే దేవుడుగా ప్రసిద్ది గాంచిన గుట్టల మల్లన్న ఆశీర్వాదాలు ఇక్కడి ప్రాంత ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని, అదే విదంగా దినదినాభివృద్ధి చెందుతున్న ఆలయ అభ్యున్నతికి గాను ప్రభుత్వం నిధులు మంజూరి చేసి, కృషి చేయాలని,దాతల సహకారంతోనే అభివృద్ధి చెందిందని అన్నారు. అనంతరం రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరాద్యదైవమైన గుట్టల మల్లన్న జాతర అత్యంత ప్రసిద్ధి గాంచిందని, భక్తులు కొలిచే ఆరాద్య దేవుడుగా వెలుగొందుతున్న మల్లన్న అందరిని సల్లంగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, వార్డు కౌన్సిలర్లు లావణ్య హన్మంత్‌రెడ్డి, హంసరాణి, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, మాజీ సర్పంచ్ బాలప్ప, మాజీ ఎంపిటిసీ అనసూయ, నాయకులు గోపాల్‌రెడ్డి, జగన్‌గౌడ్, లక్ష్మణ్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

## కలెక్టర్ వర్సెస్.. జడ్పీ చైర్‌పర్సన్

- -జిల్లా అభివృద్ధికి శాపంగా మారిన కలెక్టర్ నిఖిల
- - పభుత్వ సమావేశాలకు ఉద్దేశపూర్వకంగానే డుమ్మాలు
- - ప్రజాసమస్యలు పట్టని పాలనాధికారి మాకొద్దు
- -జిల్లా కలెక్టర్‌పై జడ్పీ చైర్ పర్సన్ సునీతారెడ్డి ఆరోపణలు
- - సీఎంకు, సీఎస్ కు ఫిర్యాదు చేస్తానని వెల్లడి

**వికారాబాద్, జనవరి 08, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ నిఖిలపై జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పి.సునీ తారెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. జిల్లాస్థాయి ముఖ్యమైన సమావేశాలకు కలెక్టర్ హాజరు కాక పోవడంపై జడ్పీ చైర్‌పర్సన్ సునీ తారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించాల్సి న కలెక్టర్, రైతు సమస్యలు గాలికొదిలేసి వాళ్ల ఉసురు పోసుకుంటున్నారని మండిపడ్డారు. ఆదివారం వికారాబాద్ కలెక్టరేట్‌లో కంటి వెలుగు సమావేశానికి జిల్లా మంత్రి సబితారెడ్డి, జడ్పీటీసీలు, ఎంపీపీలు హాజరవగా, కలెక్టర్ ఎందుకు గైర్హాజ రయ్యారని ప్రశ్నించారు. జిల్లా సమగ్ర అభివృద్ధిపై చర్చించే జడ్పీ సాధారణ సమావేశాలకు సైతం ఉద్దేశపూర్వకంగానే కలెక్టర్ హాజరుకా వడంలేదని ఆరోపించారు. గత జిల్లా పరిషత్ సర్వసభ్య సమా వేశానికి కలెక్టర్ రాకపోవడంతో, జిల్లా మంత్రి వారం రోజుల్లో కలెక్టర్‌తో సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటికి సమావేశం ఏర్పాటుకు కలెక్టర్ సహకరించకుండా తప్పించుకు తిరుగుతు న్నారని అన్నారు.

ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలు చెబితే ఎవరి మాట వినకుండా ఒక నియం తలా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికై న ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వక పోవడమేంటని ప్రశ్నించారు. జడ్పీటీసీలు, ఎంపీపీలు కలెక్టర్ కార్యాలయానికి వెళితే డోర్ దగ్గర గంటల తరబడి నిలబెట్టి అపాయింట్‌మెంట్ సైతం ఇవ్వకుం డా అవమానం పరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ అవినీతిపై నిలదీసే ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు, మీడియా ప్రతినిధులపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని ఆరోపించారు. ఒక్క రోజైన గ్రామాల్లో కలెక్టర్ పర్యటించిన ధాఖలాలు లేవని, ఏనాడైనా కనీసం మండల కేంద్రాలకైనా వెళ్ళారా అంటూ నిలదీ శారు. జడ్పిటీసీలు, ఎంపీపీలు, రైతులు వారి సమస్యలపై కనీసం దరఖాస్తు చేసుకుందామని వస్తే కలిసే తీరిక లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించని కలెక్టర్ మా జిల్లాలో పనిచేయడం ఎందుకు అని ప్రశ్నించారు. ఇక్కడ ఏమైనా ప్రత్యేక అధికారి పాలన నడుస్తుందా..? ఎం తమాషాగా ఉందా..? కలెక్టర్ తీరువలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని జడ్పీ చైర్‌పర్సన్ సునీ తారెడ్డి మండిపడ్డారు. ఇలాంటి అధికారి మాకు అవసరం లేదని, త్వరలో జిల్లా ప్రజా ప్రతినిధులతో, రైతులతో కలిసి సీఎం కేసీఆర్ కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. కలెక్టర్ అవినీతిపట్ల జిల్లాలో ఎంతో మంది రైతుల ుంచి తమకు ఫిర్యాదులు అందాయని, భూముల సెటిల్‌మెంట్లకు సంబంధించి ఆధారాల తో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేస్తామని సునీతారెడ్డి వెల్లడించారు.

## ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

### మంత్రి, ఎమ్మెల్యే ప్రజలకు సూచన



జన్వాడలో అయ్యప్ప పూజలో పాల్గొన్న మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య

**శంకర్‌పల్లి, జనవరి 8, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. శంకర్‌పల్లి మండల పరిధిలోని మహాలింగాపురం గ్రామంలో నిర్వహించిన పోచమ్మ జాతర, జన్వాడ గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమాల్లో ఆదివారం ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... దేవాలయాలు సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీకలని వివరించారు. జాతర కార్యక్రమాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ గోవిందమ్మగోపా ల్‌రెడ్డి, ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, సొసైటి చైర్మెన్ బద్దం శశిదర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ పాపారావు, శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్,మండల పార్టీ అధ్యక్షులు గోపాల్, మహాలింగాపురం సర్పంచ్ మాణిక్‌రెడ్డి, ఎంపిటీసీ యాదగిరి తదితరులు ఉన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ సబితాఇంద్రారెడ్డి

- మంత్రిపై తప్పుడు ప్రచారం చేస్తున్న బిజెపి నాయకురాలు
- - కందుకూరు పోలీసులకు ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు




పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**కందుకూరు, జనవరి 8, ప్రభాతవార్త:** బిజెపి నాయకురాలు శ్రీవాని చేస్తున్న అసత్య ప్రచారాలపైన కందుకూరు బిఆర్ఎస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అసత్యపు ప్రచారాలను అపకుంటే తీవ్ర పరినామాలు ఎదుర్కోవలసి ఉంటుందని వారు హెచ్చరించారు. బిజెపి నాయకురాలు శ్రీవాని పేరున ముద్రితమైన కరపత్రాలు సీల్డ్ కవర్లలో పెట్టి గ్రామాలలో ఇంటింటికి పంపినీ చేయడం జరుగుతుంది. అందులోమంత్రి సబితాఇంద్రారెడ్డి పైన అసత్య ప్రచారాలు సాగిస్తున్నారు. ఈ విశయాలను పరిగనలోకి తీసుకున్న కందుకూరు బిఆర్ఎస్ నాయకులు మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మెన్ సురసాని సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు నాయకులు ఆదివారం కందుకూరు పోలీస్టేషన్‌కు వెల్లి అసత్యపు ప్రచారాలు చేస్తున్న వారిపైన కరపత్రాలు పంపిణీ చేస్తున్న వారిపైన కటిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎఎంసి చైర్మన్ సురేందర్‌రెడ్డి, మీర్ఖాన్‌పేట ఎంపిటిసి కాకి రాములు మాట్లాడుతు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అని పేర్కొన్నారు. ప్రజలకోసం నిత్య శ్రామికురాలని ఉదయం నుండి రాత్రి వరకు ప్రజా సేవయే పరమావదిగా పనిచేస్తు ప్రజల హృదయాలలో చేరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఏ గ్రామంలో ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్నాయి వాటిని ఎలా పరిష్కరించాలి. ఎలాంటి అభివృద్ధి పనులు చేయాలి అని నిరంతరం ఆలోచన చేస్తుందన్నారు. జిల్లా అభివృద్ధిలో కేరాఫ్ గా రాష్ట్రవిద్యాశాఖ మాత్యులు పి సబితా ఇంద్రారెడ్డి నిలుస్తుందని వారు పేర్కొన్నారు. పేదల పెన్నిది నిత్య శ్రామికురాలు సబితాఇంద్రారెడ్డి పైన అసత్య ప్రచారం చేయడం గర్హనీయమని ప్రజలు ఈలాంటి ప్రచారాలను నమ్మరని క్షమించరని పేర్కొన్నారు. శ్రీవాని తన ఉనికికోసం చేస్తున్న అసత్య ప్రచారాలను వెంటనే అపాలని హెచ్చరించారు. శ్రీవానికి దమ్ముంటే కందుకూరు మండలానికి వచ్చి జనిగిన అభివృద్ధిని చూడాలని ప్రజలే చూపిస్తారని తెలిపారు. కార్పోరేటర్‌గా నీవు విఫలమైతే అందరూ విఫల మైనట్లేనా అని ప్రశ్నించారు. నిదుల విషయమై మాట్లాడాలంటే చర్చకు సిద్ధమేనా అని సవాల్ విసిరారు. తన పార్టీలో ఉనికి కోసం ఏదో సాధించాలని దురాశతో కొండను డీకోనాలని పోటీపడితే తలపగిలి చస్తారని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. శ్రీవానికి తన నియోజకవర్గం పరిదిఏదో తెలియపోవచ్చని కనీసం నాయకుల పేర్లు కాలనీలపేర్లు తెలియకపోవచ్చని కాని సబితాఇంద్రారెడ్డి జిల్లా హద్దులేకాదు గ్రామాలు వార్డులు వారికి ఎక్కడ ఏసమస్య ఉన్నది వాటిని ఎలాపరిష్కరించాం ఎంతనిదులు ఇచ్చాం వంటివి తెలుసన్నారు. చాలా మంది పేర్లు పెట్టి పిలువగలదని తెలిపారు. నాయకులు అంటే ఇలా ఉండాలని ప్రజలు అనుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ డైరెక్టర్ సామ ప్రకాష్‌రెడ్డి, సామ మహేందర్‌రెడ్డి, పార్టీ నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళ కార్తీక్, మండల యూత్ అధ్యక్షులు కొలను విఘ్నేశ్వర్‌రెడ్డి, సోషల్‌మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు ఎండి అలి కాకి రవి, రవికుమార్‌రెడ్డి, బిసి సెల్ మండల ప్రదానకార్యదర్శి కాసోజు ప్రశాంత్‌చారి, యూత్ ఉపాధ్యక్షులు రామక్రిష్ణ, సిద్దేశ్వర్‌గౌడ్, శ్రీదర్, తిరుపతిరెడ్డి, హన్మత్‌రెడ్డి, నాగేష్, వినోద్, ఎంఆర్‌పిఎస్ నాయకులు నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంగూడ వద్ద జరిగిన రోడ్డు .. వ్యక్తి మృతి

**శామీర్‌పేట, జనవరి 8, ప్రభాతవార్త :** జగ్గంగూడ గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందారు. ఆదివారం ఉదయం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడ గ్రామం వద్ద ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. శామీర్‌పేట పోలీసుల, కుటుంబసభ్యుల (ఫిర్యాదు) కథనం ప్రకారం మేడ్చల్ జిల్లా పరిధిలోని కుత్బుల్లాపూర్ మండలంలోని జీడిమెట్ల నెహ్రూనగర్‌కు చెందిన రాంసింగ్‌మహారాజ్ (62) ఆదివారం ఉదయం 6.30గంటల సమయంలో ఇంటి నుంచి ఆక్టీవాపై యాదగిరిగుట్టకు పూజ కోసం బయలు దేరారు. అయితే ఉదయం 7.40గంటల సమయంలో జగ్గంగూడ గ్రామం వద్దకు చేరుకోగానే ముందుగా వెళుతున్న ట్రాక్టర్ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయటంతో వెనక నుంచి ఆక్టీవాపై వెళుతున్న రాంసింగ్ మహారాజ్ ముందున్న ట్రాక్టర్‌ను ఢీకొనటంతో తలకు తీవ్రగాయం అయినట్లు తెలిపారు. వెంటనే అయితే ఆయనను చికిత్సల నిమిత్తం రాంసింగ్ మహారాజ్‌ను 108అంబులెన్స్ గాంధీ హాస్పిటల్‌కు తరలిస్తుండగ మార్గమద్యంలో మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. యాదగిరిగుట్టకు పూజ కోసం ద్విచక్రవాహనం (ఆక్టీవా)పై వెళ్తుండ ప్రమాదం జరగటం పలువురిని కలవరపర్చింది. ఈ సంఘటనపై పోలీసులు విచారణ జరిపి ట్రాక్టర్ డ్రైవర్‌పై చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్‌సి వర్గీకరణ కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలి

### యంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ మాదిగ



మాట్లాడుతున్న యం.శ్రీనివాస్

**పెద్దేముల్, జనవరి 8, ప్రభాతవార్త:** గత ఎనిమిది సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలిస్తున్న బిజేపి ప్రభుత్వం వల్ల మాదిగలకు మోసమే మిగిలిందని యంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు యం.శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ మల్లికార్జున్ మాదిగ అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశంలో హక్కుల కోసం సుదీర్ఘకాలంగా నడుస్తున్న ఏకైక ఉద్యమం యంఆర్‌పిఎస్ మాత్రమేనని అన్నారు. నీతి, నిజాయితి నైతిక విలువలు లేని పాలకుల వల్ల మాదిగ జాతి సమస్యలు పరిష్కారం కావడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. 2014 ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామి ఇచ్చిన బిజేపి నిలువెత్తున మోసం చేసిందని విమర్శించారు. బిజేపిని తెలంగాణ ప్రజలు నమ్మవద్దని, ఎస్‌సి వర్గీకరణ కోసం మాదిగ బిడ్డలు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా జనవరి 11న యంఆర్‌పిఎస్ జాతీయ మహాసభకు ముఖ్య అతిథిగా యంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందక్రిష్ణ మాదిగ హాజరవుతున్నారని, ఇట్టి మహాసభకు మాదిగ, ఉపకులాల బిడ్డలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యంఎస్‌పి మండల ఇంచార్జ్ స్వామి దాసు మాదిగ, మండల కార్యదర్శి దావిద్, ప్రచార కార్యదర్శి ప్రశాంత్, సలహాదారులు గుడిసె గోపాల్, ఎంఎస్ఎఫ్ నాయకులు కవిరాజ్ ప్రవీన్, ప్రసాద్, ఆనంద్, నరహరి, రాజు, కెవిపిఎస్ నాయకులు గోపాల్, నవీన్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలో పర్యటిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

## తాండ, గ్రామాలాభివృద్ధికి నిరంతరం కృషి

### ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి

**మాడ్గుల, జనవరి 8,ప్రభాతవార్త:** నిరంతరం తాండ,గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఫిరోజ్‌నగర్, గుడితండా గ్రామాలలో ఆయన పర్యటించారు.ఈసందర్భంగా ఫిరోజ్‌నగర్ గ్రామస్తులు మూడువందల మీటర్ల సీసీరోడ్డు వెయించాలని కోరారు. గుడితాండలోసీతమ్మ గుడికి గ్రీల్స్,బండలు,సీసీరోడు, మంచి నీటి కోసం ఆర్‌ఓ ఫ్లాంట్ యువతకు క్రికెట్,వాలీబాల్ కిడ్స్ అందజేయలని కోరారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వార ప్రజలందరికి విద్యా,వైద్యం,ఉపాధి అవకాశాలు నిరంతరం అందించడం జరుగుతుందన్నారు.ఉన్నత చదుల కోసం తన సహకారం ఉంటుదన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ఆర్‌ఓ ప్లాంట్స్, స్పోర్ట్స్ మెటీరియల్ ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు సీసీరోడ్డు వేయిస్తానన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు వెంకటమ్మ,స్వప్నసురేష్‌నాయక్, నాయకులురామ్‌లాల్‌నాయక్, భాషా, బాలు, జంగమ్మ, శ్రీశైలం, రాజు యువకులు పాలొన్నారు.

## అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి



వెంకట్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే య యాదయ్య

**షాబాద్, జనవరి 8, ప్రభాతవార్త :** అనారోగ్యంతో రేగడిదోస్వాడ మాజీ సర్పంచ్ పీసరి వెంకట్‌రెడ్డి మృతి చెందాడు. ఆదివారం ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, పట్నం నరేందర్‌రెడ్డి, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గడిగె గజేందర్‌గౌడ్ ఆయన భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**పీఏసీఎస్ మాజీ చైర్మెన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే**

ఆనారోగ్యంతో బాధపడుతున్న పీఏసీఎస్ మాజీ చైర్మెన్ ఈదుల నర్సింలుగౌడ్‌ను కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి నాగర్‌గూడలోని ఆయన నివాసంలో పరామర్శించారు.

### నేటి నుండి పహిల్వాన్షావలీ దర్గా ఉర్సు ఉత్సవాలు

**షాబాద్, జనవరి 8, ప్రభాతవార్త :** నేటి నుండి షాబాద్ పహిల్వాన్షావలీ దర్గా ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు దర్గా ఉత్సవ మండలి సభ్యులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 9న గంధం, 10న దీపారాధన, 11,12వ తేదీల్లో ఉర్సు ఉంటుందన్నారు. ఉత్సవాలకు జిల్లాతో పాటు పక్క రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారన్నారు.

## యుద్ధ విద్యలతో ఆత్మ విశ్వాసం

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 08,(ప్రభాతవార్త):** యుద్ధ విద్యలతో ఆత్మ విశ్వాసం ఎంతో పెంపొందుతుందని రంగారెడ్డి జిల్లా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ మాస్టర్ రమేష్ అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామంలో న్యూ మాంగ్స్ కుంగ్ ఫూ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులలో 104మంందది విద్యార్థులు పాల్గొన్నట్లు నిర్వహాకులు మాస్టర్ రాజు తెలిపారు. అనంతరం మాస్టర్ రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లోని పేద విద్యార్థులకు యుద్ధ విద్యలపై అవగాహన కల్పించి వారిని చైతన్య వుంతులుగా తయారు చేయాలని అన్నారు. తమకు వచ్చిన విద్యను పది మందికి పంచడంతో ఎంతో సంతృప్తి ఉంటుందని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ శివకుమార్, ఉప సర్పంచ్ వెంకటేష్, భాస్కర్, శ్రావన్‌కుమార్, నర్సింహులు, రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పంపిణీలో జాప్యం తగదు



విలేకరులతో మాట్లాడుతున్న బిజెపి మండల అధ్యక్షుడు కుర్మయ్య

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 08,(ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ప్రతి నెల ఇవ్వాల్సిన రేషన్ బియ్యం పంపిణీలో జాప్యం చేయడం తగదని బిజెపి మండల అధ్యక్షుడు కుర్మయ్య అన్నారు. ఆదివారం ఆయన విలెకరులతో మాట్లాడారు. ప్రతి నెల కేంద్ర ప్రభుత్వం 5కిలోల బియ్యంను ఉచితంగ ప్రజలకు అందజేస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 5కిలోలు, రాష్ట్ర ప్రభుత్వం 5కిలోలు మొత్తం ఒక్కరికి 10కిలోల బియ్యంను ఉచితంగ అందించాల్సి ఉన్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు బియ్యం పంపిణి చేయకపోవడం విడ్డురంగ ఉందని ఆయన తెలిపారు. బియ్యం పంపిణీపై అధికారులకు ఎలాంటి స్పష్టత లేదని ఆయన అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి పేద ప్రజలకు ఇవ్వాల్సిన బియ్యం పంపిణీ ప్రారంబించకపోతే ఉద్యమించక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి ప్రధాన కార్యదర్శి సురేష్ ఉన్నారు.

## ఘనంగా ముగ్గుల పోటీలు

**నాగారం జనవరి 8,ప్రభాతవార్త :** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 15వ.వార్డు కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటి నిర్వహించడం జరిగింది.ఇందులో 15వార్డులోని పలుకాలనీ మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని ముగ్గులు వేసి బహుమతులు గెలుచుకున్నారు.మొదటి బహుమతికి రూ.5వేలు,రెండవ బహుమతికి రూ.3వేలు,మూడవ బహుమతికి రూ.1500లను కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి ఇవ్వడం జరిగింది.దీనికి తన వంతు సహాయంగా జాయ్ ఆలూకాస్ జ్యూలరి వారు మీగతా ముగ్గరికి షీల్డ్ మరియు వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ షఫీ,మాజీ ఎంపిపి స్వప్న,జాయ్ ఆలూకాస్ మేనేజర్ సెబాస్టియన్,కాలనీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి,సెక్రెటరీ శ్రావణ్, అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు,పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

# అధ్వానంగా మారిన కుదుగుంట రోడ్డు

**మర్పల్లి డిసెంబర్ 8 ప్రభాతవార్త :** మర్పల్లి మండలం నుండి కుదుగుంట మీదుగా రావులపల్లి వరకు గల బిటి రోడ్ బీటి తొలగి పోవడంతో కంకరతేలి పోయి అధ్వానంగా మారింది గత 8 సంవత్స రాల క్రతం వేసిన పంచాయతీరాజ్ రోడ్డు పూర్తిగా కంకర తేలిపోవడంతో ద్విచక్ర వాహనదారులు పలు ఇబ్బందులు పడుతున్నారు ఈరోడ్డుపై వాహనం నడిపితే ఒళ్ళు గుల్ల కావడం ఖాయమంటున్నారు కంకర తేలిపోవడంతో పలువురు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురైనారు ఈరోడ్డుకు అధిక రద్దీ లేకపోయినా నాణ్యత లోపమే రోడ్డు త్వరగా శిథిలాస్తాకు చేరడానికి కారమని పలువురు అంటున్నారు పంచాయతీరాజ్ చెందిన పలు బీటి రోడ్డు గుంతలమయంగా మారాయి కల్‌ఖోడ రావులపల్లి రోడ్డు కల్‌ఖోడ నుండి భూచన్‌పల్లి రోడ్డు పిల్లిగుండ్ల నర్సపూర్ రోడ్లు బీటి తేలిపోయి గుంతల మయంగా మారాయి రోడ్లు అధ్వానంగా మారడంతో పలు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయి అధికారులు ఈరోడ్లను బాగు చేయించి వాహనదారుల ఇబ్బందులు తీర్చాలనిపలువురు కోరుతున్నారు.



కంకర తేలిపోయిన కుదుగుంట రోడ్డు



టాస్ వేసి పొలిటిషియన్ టీంను అభినందిస్తున్న సిఐ జాల ఉపేందర్

## అలరించిన క్రికెట్ మ్యాచ్

**ఆమనగల్లు, జనవరి08, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో జరుగుతున్న వస్పుల ప్రకాష్ స్మారక జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రశాంతంగా కొనసాగుతుంది. ఆదివారం పోలీస్ వర్సెస్ పొలిటిషియన్ జట్ల మధ్య ఉత్కంఠభరితమైన మ్యాచ్ కొనసాగింది. నువ్వా నేనా అన్న విధంగా రెండు హోరాహోరి తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన పొలిటిషియన్ జట్టు బిఆర్ఎస్ యూత్ వింగ్ నాయకుడు నరేశ్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చగా జట్టు 68 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ చేసిన పోలీస్ జట్టు గెలుపు తీరాలకు వచ్చి చివరి బంతి వరకు పోరాడి 64 పరుగులు చేయడంతో ఓటమి పాలయింది. పోలీస్ టీంలో సిఐ ఉపేందర్, కడ్తాల ఎస్ఐ సుందరయ్య, కడ్తాల ఎస్ఐ హరిశంకర్‌గౌడ్, తలకొండపల్లి ఎస్ఐ వెంకటేశ్, కానిస్టేబుళ్ళు రఘు, ప్రతాప్, జాషువాలు కాస్త మెరిసినా జట్టును గెలుపించలేకపోయారు. మొదట ఫీల్డింగ్ చేపట్టిన పోలీస్‌టీం పగడ్బందీగా బౌలింగ్, ఫీల్డింగ్ ప్రదర్శించడంతో పొలిటీషియన్ టీం గౌరవప్రదమైన పరుగులు రాబట్టింది. మ్యాచ్‌ను బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంప వెంకటేశ్, నిరంజన్‌గౌడ్, గుమ్మకొండరాజు, సురమళ్ల సుభాష్, రంజిత్, పూసలి భాస్కర్, ఆడగా పత్యానాయక్, తోట గిరియాదవ్, ఒగ్గు మహేశ్, గోరటి దేవేందర్, రమేశ్‌నాయక్, గుత్తి బాలస్వామి, మిగతా నాయకులు తిలకించారు.

## బాధిత కుటుంబానికి గోలి పరామర్శ

**ఆమనగల్లు, జనవరి08, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని బిసి కాలనీకి చెందిన కాశి అనారోగ్యంతో కన్నుమూసాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి స్థానిక వైస్‌ఎంపిపి జక్కు అనంతరెడ్డితో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కాశి మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ. 3వేలు అందజేశారు. కార్యక్రమంలో వెంకటేశ్, తలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, చలిచీమల సతీష్, సుమన్‌నాయక్, నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

## నందిగామలో వీర్లపల్లి శంకర్‌కు ఘనస్వాగతం



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వీర్లపల్లి శంకర్

**నందిగామ జనవరి8,ప్రభాతవార్త :** జన హృదయనేత టిపిసిసి ప్రధాన కార్యదర్శి ,కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జ్ వీర్లపల్లి శంకర్‌కు ఆదివారం నందిగామ మండల కేంద్రం ముఖద్వారం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు ఆధ్వర్యంలో కాంగ్రెస్,కార్యకర్తలు,మహిళలు ఘనస్వాగతం పలికారు.కాంగ్రెస్ కార్యకర్తల సమీక్ష సమావేశానికి విచ్చేసిన ఆయనకు పూలమాలలు ,శాలువాలు వేసి సన్మానించారు.అనంతరం అంబేద్కర్ విగ్రహనికి వీర్లపల్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యకర్తలు ,అభిమానులు టపాకాయలు కాలుస్తూ వీర్లపల్లి శంకర్ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు.జననేత శంకర్‌కు రోడ్డు దారిపొడుగున జనం నీరాజనాలు పలికారు.స్వాగతం పలికిన వారిలో ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,చంద్రాపాల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల రాంరెడ్డి,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేపల్లే శంకరయ్య గౌడ్,మేకగూడ సర్పంచ్ పాండురంగారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ బోమ్మగళ్ల నర్సింహ్మ ,కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు బాలమణి ,కాంగ్రెస్ నాయకులు టైలర్ కృష్ణ,శివ్వగళ్ల సతీష్,పిట్టెల రాములు,తడకల జంగయ్య,ఆయా గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్ట్



బహుమతులను అందుకుంటున్న చిన్నారులు

**మేడ్చల్, జనవరి 8. ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్‌లో యూనివర్సల్ 369 ప్రోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆద్వర్యంలో కలర్ బెల్లు గ్రేడింగ్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. మేడ్చల్ మండలానికి చెందిన 62 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ టెస్ట్‌లో పాల్గొన్నారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానోత్సవం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేటి సమాజంలో ఆడపిల్లల ఆత్మరక్షణకు కరాటే, మార్షల్ ఆర్ట్స్ అత్యంత ఆవశ్యకమని, ఆడపిల్లల ఆత్మరక్షణతో పాటు వారి ఆత్మవిశ్వాన్ని పెంపొందించేందుకు ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 9 నుండి 12 వ తేదీ వరకు విశాఖ పట్టణంలో నిర్వహించే అంతర్జాతీయ పోటీలకు మేడ్చల్ నుండి పలువురు విద్యార్థినీ విద్యార్థులు ఎంపికాయ్యరు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నరేందర్, హరినాథ్, మాస్టర్ సాయికుమార్, ఎక్జామినర్ అక్షయ, అకాడమీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ మంజు శ్రీ. వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాలను వెలికి తీసేందుకే టోర్నమెంట్

**మేడ్చల్, జనవరి 8. ప్రభాతవార్త :** యువతలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు టోర్మమెంట్‌లు ఎంతో దోహదపడుతాయని గుండ్లపోచంపల్లి వార్డు కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్ అన్నాడు. గుండ్లపోచంపల్లిలో ఆదివారం రాయల్‌కప్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని స్థానిక కుమార్ వేలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో 12 జట్లు పాల్గొనగా అందులో విజేతగా ఎమర్జింగ్ లెవన్ జట్టులు గెలుపొందగా, రన్నగా యునైటెడ్ లెవన్ జట్టు నిలించింది. గెలుపోందిన వారికి కౌన్సిలర్ విజేత కప్‌ను అందజేశాడు.



విజేత జట్టుకు కప్‌ను అందజేస్తున్న వార్డు కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్



విలేకరులతో మాట్లాడుతున్న ఏబివిపి రాష్ట్ర నాయకులు కందడి శ్రీరామ్

## బకాయి పడ్డ ఫీజులను వెంటనే విడుదల చేయాలి

### ఏబివిపి రాష్ట్ర నాయకుడు కందడి శ్రీరామ్

**ఆమనగల్లు, జనవరి08, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ఫీజ్ రియంబర్స్‌మెంట్, స్కాలర్స్‌షిప్‌లను సకాలంలో విడుదల చేయకుండా పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఏబివిపి రాష్ట్ర వర్కింగ్ కార్యవర్గ సభ్యుడు కందడి శ్రీరామ్ ఆరోపించారు. పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో ఎలాంటి మార్పులు చోటుచేసుకోలేదని, ఉమ్మడి రాష్ట్రంలో ఎదురౌతున్న సమస్యలు అలాగే కొనసాగుతున్నాయని ఆయన విమర్శించారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం కందడి శ్రీరామ్ మండల ఏబి విపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో అతిథిగా పాల్గొన్నారు. విభాగ్ ఖేల్ కన్వినర్ లండం మల్లేశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరటి భరత్‌లతో కలిసి ఆయన కార్యకర్తలకు దిశ నిర్దేశించారు. ఏబివిపి బలోపేతంతోపాటు పనితీరును పరిశీలించి అభినందించారు. ఈమేరకు జరిగిన సమావేశంలో కందడి శ్రీరామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిపోయిందని, సకాలంలో ఫీజులు చెల్లించనందుకు పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కావలసి వస్తుందన్నారు. రాష్ట్రంలో దాదాపు 3800కోట్లు ఫీజ్‌రియంబర్స్‌మెంట్, స్కాలర్స్‌షిప్‌లు చెల్లించవలసి ఉందని ఆయన వివరించారు. గురుకుల పాఠశాల లలో తనిఖీలు నోచుకోక ఇష్టారాజ్యంగా మారాయని, అనేక చోట్ల విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురై అనారోగ్యబారిన పడుతున్నారని శ్రీరామ్ అన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన నూతన గురుకులాలకు కొత్త భవనాలు నిర్మించి వసతు లు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థలలోని ఖాళీలు భర్తి చేయకుండా సర్కారు కాలయాపన చేస్తుందని, పేద విద్యార్థులకు ఇది తీరని అన్యాయానికి గురి చేస్తుందని ఆరోపించారు. తెలంగాణ విద్యాసంస్థల సమస్యలను పరిష్క రించకుంటే ఏబివిపి పెద్ద ఎత్తున ఆంధోళన చేపడుతుందని శ్రీరామ్ హెచ్చరించారు. కార్యక్రమంలో పురుగుల శివ, కొట్ర సురేష్, శ్రీధర్, నరేశ్, శివచారి, శంకర్, అంజి, శివ, తరుణ్, రాము తదితరులు ఉన్నారు.

## మారుతున్న కాలానికనుగుణంగా విద్యాబోధన చేయాలి

### హైకోర్టు న్యాయమూర్తి ఈ వి వేణుగోపాల్



మాట్లాడుతూ హైకోర్టు న్యాయమూర్తి వేణుగోపాల్

**మేడ్చల్, జనవరి 8. ప్రభాతవార్త :** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాబోధన చేస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో పాఠశాలలు ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఈ వివేణుగోపాల్ అన్నారు. గుండ్లపో చంపల్లి మున్సిపాలిటిలో గల డీఆర్ఎస్ ఇంటర్నేషల్ పాఠశాల 20 వ వార్షికోత్సవ సందర్భంగా ఆమేయ పేరుతో తల్లులను స్మరిస్తూ ఆదివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన న్యాయమూర్తి మాట్లాడుతూ నేటి సమా జంలో విద్యార్థులకు భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను ప్రత్యేకంగా బోధించాల్సిన అవసరం పాఠశాలలపైన ఉందని, దానితో పాటే మానవతా విలువలను పెంచే విద్యాబోధన చేయా లని సూచించారు. నేడు తల్లిదండ్రుల పట్ల పిల్లల్లో ప్రేమ అనుబం దాన్ని పెంచేందుకు చొరవ తీసుకోవాలని, తల్లి తన పిల్లలను కడుపులో మోసి, కని పెంచి ఎన్నో విషయాల్లో వెన్నంటి ఉంటుందని, ఎలాంటి ఆత్మీయురాలిగా ఉండే తల్లి పట్ల పిల్లలు తమ ప్రేమాభిమానాలు జీవింతాంతం చూపాలని సూచించారు. అదే విదంగా సమాజంలో సమానత్వం, స్వేచ్ఛ విషయాలను తెలుసుకుని దోపిడికి వ్యతిరేకంగా పౌరుడు కృషి చేసేందుకు పౌర హక్కులను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌కంటాక్స్ చీఫ్ కమిషనర్ శషి అగర్వాల్, కాశ్మీర్ ఫైల్స్ సిని నిర్మాణ అభిషేక్ అగర్వాల్, డిఆర్ఎస్ పాఠశాల చైర్మన్ దయానంద్ అగర్వాల్, డైరెక్టర్లు అంజనీ కుమార్, సంజయ్ కమార్, గార్ అగర్వాల్, షణ్ముక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వైద్యసేవలు అందజేస్తున్న డాక్టర్ యాదయ్యగౌడ్

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

### - వైద్యసేవలు అభినందనీయం : సర్పంచ్
### - సొంత గ్రామంలో సేవలు అందించడం ఆనందంగా ఉంది : డాక్టర్ యాదయ్యగౌడ్

**మాడ్గుల, జనవరి 8,ప్రభాతవార్త :** మాడ్గుల మండలంలోని ఆర్కపల్లిలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతం అయింది.సర్పంచ్ ఏర్పుల జంగయ్య పిలుపు మేరకు హైదరాబాద్ ఓనస్ హాస్పిటల్ డాక్టర్ యాదయ్యగౌడ్ శిబిరాని ఏర్పటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏర్పుల జంగయ్య మాట్లాడుతూ గ్రామం నుండి వైద్యవృతిలో స్థిరపడి ఎంతో బిజిగా ఉండే యాదయ్యగౌడ్ గ్రామానికి తన వైద్యసేవలు అదించడం ఎంతో అభినందనీయం అన్నారు. రానున్న రోజులలో గ్రామానికి మరేనో వైద్య సేవలు అందించాలని కోరారు.అనంతరం డాక్టర్ యాదయ్యగౌడ్ మాట్లాడుతూ తను పుట్టిన గ్రామంలో ప్రజలకు వైద్యసేవలు అందించడం ఎంతో అనందంగా ఉందన్నారు.గ్రామంలో కీళ్ల నోపులు, షుగర్,బీపీ ఉన్నావారు తగిన జాగ్రలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్తులను అప్యాయంగా పలికరించారు.శిబిరంలో 256 మంది చికిత్స తీసుకున్నారు.వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ల బృదాని సర్పంచ్ ఘనంగా సత్కరించారు. శేకర్, సిబ్బంది, ఏర్పుల యాదయ్య, శ్రీరాములు,మహేందర్ తదితరులు పాల్గోన్నారు.



డాక్టర్లను సత్కరిస్తున్న సర్పంచ్ ఏర్పుల జంగయ్య

## అందరికి శుభాలు చేకూరాలి

### రంగాపూర్ శివాలయంలో శ్రీను నాయక్ పూజలు

**నందిగామ జనవరి 8,ప్రభాతవార్త :** నందిగామ మండలం రంగాపూర్ శివారులో ఉన్న శివాలయంలో తాటిగడ్డ తాండకు చెందిన జెట్టావత్ శ్రీను నాయక్ కుటుంబ సభ్యులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు.భగవంతుని కృపా కటాక్షంతో అందరికి మంచి జరగాలని ఆయురారోగ్యాలు ,ఐష్టఐశ్వర్యాలు,శుభాలు చేకూరాలని శివ్వయ్యను వేడుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజరి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి,నైవేధ్యం సమర్పించారు.

## ఘనంగా పట్టభద్రుల దినోత్సవం..పట్టాల పంపిణీ




కొండాపూర్ విజ్ఞాన్ కళాశాలలో విద్యార్థినులకు పట్టాలు అందజేస్తున్న కిరణ్‌అదితి, ప్రిన్సిపాల్ అప్పారావునాయుడు

**ఘట్‌కేసర్, జనవరి 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో పట్టభద్రుల దినోత్సవం ఘనంగా జరిగింది. 2018-2022 అకాడమిక్‌లో బిటెక్ పూర్తి చేసిన గ్రాడ్యుయేటర్లకు పట్టాలను ప్రధానం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కెఫిన్ టెక్నాలజీస్ సంస్థ చీఫ్ పీపుల్ ఆఫీసర్ కిరణ్ అదితి, గౌరవ అతిథిగా అభిబస్ హెచ్‌ఆర్ వైస్ ప్రెసిడెంట్ దివ్యరెడ్డిలు పాల్గొని విద్యార్థినులకు డిగ్రీ పట్టాలను అందజేసి మాట్లాడారు. బిటెక్ పూర్తి చేసిన గ్రాడ్యుయేటర్లకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పలు సంస్థల్లో ఉద్యోగాలు వస్తాయని వారు పేర్కొన్నారు. సాయంత్రం బిటెక్ ఫైనల్ ఈయర్ విద్యార్థినులక జూనియర్స్ వీడ్కోలు పార్టీ ఇచ్చారు. అధ్యాపకులు, సీనియర్స్ మాట్లాడుతూ తమ అనుభవాలను పంచుకున్నారు. ఈకార్యక్రమంలో కళాశాల సీఈఓ శ్రావణ్, ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావునాయుడు, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రాఘవేంద్రస్వామి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే

**కొడంగల్,జనవరి 8ప్రభాతవార్త**

కలియుగ కల్పవృక్ష ఆమధేను పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయ శ్రీగురు రాఘవేంద్రస్వామి ఆలయంలో స్వామివారిని మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరంతో పాటు ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం తెల్లవారుజామున ఆలయానికి చేరుకున్న సుప్రభాత సేవలో పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నూతన సంవత్సరంలో కొడంగల్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్ధించినట్లు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే వెంట డీఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు లోకూర్తి జయతీర్ధాచారీ తదితరులున్నారు.

# చనువుగా ఉండడంలేదనే దారుణ హత్య

## మొయినాబాద్ పోలీసుల వెల్లడి

**మొయినాబాద్, జనవరి 08, ప్రభాతవార్త :** తనతో చనువుగా ఉండడంలేదంటు లక్ష్మి అనే మహిళను ఒ వ్యక్తి దారుణంగా చీరతో గోంతు నులిమి హత్యచేసిన సంఘటన మొయినాబాద్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మృతురాలు స్వగ్రామం మల్లేపల్లి, దోమ మండలం, వికారాబాద్ జిల్లాకు చెందిన లక్ష్మి (55)మొయినాబాద్ గ్రామానికి బ్రతుకుదేరువు కోసం అని లక్ష్మి అనే మహాళా భర్త, పిల్లలతో గత నాలుగు సంవత్సరాల క్రితం, మొయినా బాద్‌కు వచ్చి కూలిపనిచేస్తు జీవణం సాగిస్తుంది, అదే గ్రామానికి చెందిన హనుమంతు లనే వ్యక్తి కూడ తన సోంత గ్రామ నుండి బ్రతుకుదేరువు నిమిత్తం, మొయినాబాద్‌కు వచ్చి కూలీ పనిచేసుకుంటు ఉన్న సమయం లో అతను మృతురాలైన లక్ష్మితో చనువుగా ఉంటు శారీరక సంబంధం పెట్టుకున్నట్లు తెలిసింది, దాదాపు గత 8 నెలల క్రితం లక్ష్మి భర్త అనారోగ్యముతో మరణించడంతో మృతురాలు తన కుటుంబ సభ్యులతో కలిసి తన సోంత ఊరికి వెళ్లి అక్కడే ఉండేది, కోన్ని నెలలుగా మృతు రాలు ఆరోగ్యం సరిగా లేనందున ఆసుపత్రికి చూయించుకోవడానికి గత 20 రోజుల క్రితం మృతురాలు లక్ష్మి ఒంటరిగా హైద్రాబాద్‌కు వచ్చి హస్పటల్‌కు వచ్చి, తన ఆరోగ్యం కోసం చూయించుకోని తన ఇంటికి వెళ్లి రెండు రోజుల తరువాత మొయినాబాద్‌కు తిరిగి వచ్చి ముస్లీం బస్తీలో ఒక రూమ్ అద్దెకు తీసుకోని కూలి పనిచేస్తు ఒంటరిగా జీవిస్తుంది, అమే ఆరోగ్యం బాగలేనందున హనుమంతు అనే వ్యక్తిని దూరం పెట్టినందున తరచుగా అతను అమే వద్దకు వెళ్ళ తనని ఎందుకు దూరం పెడుతున్నావు అని అడిగి అమేతో గోడవ పడేవాడు, తేది 7.01.2023 నాడు దాదాపు రాత్రి 8:30 గంటల ప్రాంతములో మృతురాలు తన రూమ్‌లో ఉన్న సమయంములో హనుమంతు వెళ్లి అమేతో గోడవ పడుతున్న సమయంలో వెంటనే మృతురాలు తన చిన్న కూతురు మంజుశ్రీ, కిఫోన్ చేసి అక్కడ జరిగిన మాటలు వినిపించింది, హనుమంతు తన గొంతు నూలుపు తున్నాడని చెప్పింది, అప్పుడు హనుమంతు మృతి రాలిని అమే యొక్క చీర కొంగుతో గొంతుకు భిగించి, తన రెండు చేతులతో గొంతు పిసికి చంపేసాడు, మొయినాబాద్‌కు చెందిన హను మంతు మృతురాలిని చంపుటకు కారణం, మృతురాలి ఆరోగ్యం సరిగ్గా లేక హనుమంతును దూరం పెట్టి, తనతో చనువుగా లేనందున, అతను అర్ధం చేసుకోకుండా తనను కావాలనే దూరం పెట్టిందని కక్షపెట్టుకోని, చీర, కోంగుతో గొంతు నులిమి చంపినట్లు తెలుస్తుందని మొయినాబాద్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు.

## కేసిఆర్ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయి : మంత్రి తలసాని



మారేడ్‌పల్లిలో కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి తలసాని తదితరులు

అడ్డగుట్ట, జనవరి 8 ప్రభాతవార్త: తెలంగాణలో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన 46 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్ చెక్కులను తలసాని చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితన తరువాత తెలంగాణలో కనీ,వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు జరగడంతో పాటు పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వేగవంతంగా అమలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కురుమ హేమలత, మహేశ్వరీ, మాజీ కార్పోరేటర్లు ఆకులరూప హరిక్రిష్ణ, అరుణ శ్రీనివాస్ గౌడ్, శేషుకుమారి పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే సాయన్న



రసూల్‌పురాలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న తదితరులు

కంటోన్మెంట్, జనవరి 8 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తు న్నామని ఎమ్మెల్యే జి.సాయన్న తెలి పారు. ఆదివారం 2వ వార్డు రసూ ల్‌పురా 105 గల్లీలో రూ.17 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణం పనులను ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ, మంచి నీరు వంటి సమస్యలు మెరుగుపర్చ డంతో పాటు కమ్యూనిటీ హాళ్లు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించిన ఘనత తమకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు నివేదిత, దేవులపల్లి శ్రీను, నర్సింహ్మా,కుమార్ ముదిరాజ్, అంజనేయులు, సదానంద్ గౌడ్ పాల్గొన్నారు.

## ఎస్ఆర్ నాయక్‌నగర్‌లో మహిళలకు ముగ్గుల పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, జనవరి 8 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధి ఎస్ఆర్ నాయక్‌నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీకి మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ ముగ్గుల పోటీలో సుమారు 60మంది మహిళలు పాల్గొని వివిధ రకాల ముగ్గులు వేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన మొదటి విజేత శిరీషకు రూ.3000 విలువగల డిన్నర్‌సెట్,ద్వితీయ విజేత జ్యోతికి రూ.2000విలువ గల హాట్‌బాక్స్,తృతీయ విజేత దేదీప్యకు రూ.1000విలువగల కిచెన్‌సెట్‌ను బహుమతులుగా అందజేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికి కన్సోలేషన్ బహుమతులను మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, అధ్యక్షుడు శ్రీనివాస్, బిఆర్ఎస్ కాలనీ అధ్యక్షుడు రాజగోపాల్‌రెడ్డి, కోశాధికారి అజయ్, మురళిధర్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, అమర్‌నాథ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగశిరోమణి, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

## రాజకీయాలు సేవా దృక్పథంతో ఉండాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్ యాదవ్, పాండు యాదవ్, మహేష్‌యాదవ్ తదితరులు

హైదరాబాద్, జనవరి 8,ప్రభాతవార్త: వివిధ సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుంటున్న యాదవ్స్ సేవా సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించింది. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన ఈకార్యక్రమానికి మాజీ గ్రంథాలయ చైర్మన్ బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ ముఖ్యఅతిధిగా హాజరై ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులుగా రాజకీయాలు చేయాలి గాని అవి సేవా దృక్పథంతో ఉండాలన్నారు. ప్రతివ్యక్తి తానుపుట్టిన కులం కోసం తాను సంపాదించిన దాంట్లో చేతనైనంత సాయం చేయాలన్నారు. అలాగే వెనకబడిన విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. తమతండ్రిపేరుపై ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ద్వారా 580మంది పేద విద్యార్థులు ఉచిత విద్య అందిస్తున్నామన్నారు. అధ్యక్షుడు పాండు మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇస్తామన్న 1.50లక్షలను వెంటనే గొల్లకురుమల ఖాతాలో వేయాలన్నారు. అలాగే దొడ్డి కొమరయ్య సంస్మరణసభ అధికారికంగా నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవస్థాపకులు అల్లాడి శరత్‌యాదవ్, సలహాదారు గంగాధర్, తోకల మహేష్‌యాదివ్, శివకుమార్, రాములు, శ్రీకాంత్, రాజ్యలక్ష్మీ, జయలక్ష్మీ, సునీత, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతినగర్‌లో ఉచిత వైద్యశిబిరం



ఉచిత వైద్యశిబిరంలో స్థానికులు

నిజాంపేట్, జనవరి 8 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్ 2వ డివిజన్ ధ్యానహిత స్కూల్లో మమతా ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిభిరాన్ని ఆదివారం డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ పేద ప్రజలు ఉచిత వైద్యశిభిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్నివర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య శిభిరాలు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మమతా ఆసుపత్రి చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఆనంద్ బాబు, సీనియర్ మేనేజర్ ప్రమోద్‌కుమార్, బెంజిమిన్ పౌల్, పవన్‌కుమార్, నాయకులు సాంబశివారెడ్డి, దాసరి చందు, స్థానికులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ పార్టీలో చేరికలు



పార్టీలో చేరినవారితో ఎమ్మెల్యే కెపి వివేకానంద్

పేట్‌బషీరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి టీఎన్ఆర్ గార్డెన్స్‌లో వివిధ ప్రాంతాలకు చెందిన బిజేపి,కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే వివేకానంద్ సమక్షంలో సుమారు 150మంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపారన్నారు. పార్టీలో చేరిన వారందరు నియోజకవర్గంలోని ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్,జనవరి 8 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా జన ప్రియ ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 10 నుంచి 1 గంట వరకు,బిలాల్‌నగర్ ఫీడర్ పరిధిలో 10 నుంచి 12 గంటలు వరకు,జనప్రియ ఎబిసి ఫీడర్ పరిధిలో 2 నుంచి 5 గంటలు వరకు,రంనాస్‌పుర ఫీడర్ పరిధి లో సాయంత్రం 3 నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు చార్మినార్ సిబిడి ఎడిఇ మహ్మద్ అఫ్జల్ తెలిపారు.కాగా గాజీ మిల్లత్ ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు,పూల్‌బాగ్ ఫీడర్ పరిధిలో 12 నుంచి 2 గంటలు వరకు,జంగమ్మెట్ ఓహెచ్,జంగమ్మెట్ ఎబిసి ఫీడర్ల పరిధుల లో మధ్యాహ్నం 3 నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఫలక్‌నుమా సిబిడి ఎడిఇ మధుసూధన్‌రెడ్డి తెలియజేశారు.

## భారత రాష్ట్ర సమితి బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలి

**డిప్యూటీ మేయర్‌శ్రీలత శోభన్‌రెడ్డి**



బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి

తార్నాక, జనవరి 8 ప్రభాతవార్త: భారత రాష్ట్ర సమితీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. తార్నాక డివిజన్‌లో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు శోభన్‌రెడ్డి ఆధ్వర్యంలో తార్నాక డివిజన్‌లో ఘనంగా నిర్వహించి పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ దేశవ్యాప్తంగా ప్రజల్లోకి వెళ్ల బోతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి దేశంలో కూడా జరుగాలంటే బీఆర్ఎస్ బలపడితేనే సాధ్యం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వర్‌రావుగౌడ్, బందెల స్వామి, వార్డు మెంబర్ యాదగిరి, గుండెల్లి మధు కర్, వంజరి వెంకటేష్, శివ, మధుబాబు, గౌరమ్మ, పలువురు పాల్గొన్నారు.

## ఆరోగ్యాన్ని మించిన ఆస్తి మరొకటి లేదు

**కార్పోరేటర్ మహాలక్ష్మీరామన్‌గౌడ్**



హెల్త్ క్యాంప్‌లో మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యాన్ని మించిన ఆస్తి మరొకటి లేదని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మి రామన్‌గౌడ్ చెప్పారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మనిషి ఆరోగ్యంగా ఉంటే ఏదైన సాధించుకోవచ్చునని, ఈ రంగుల ప్రపంచంలో గౌరవంగా జీవితాన్ని కొనసాగించుకోవచ్చునని చెప్పారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లో సత్యా కిడ్ని సెంటర్ ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్‌లో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. రోగుల పట్ల వైద్యులు మానవతా దృక్పధంతో సేవలు అందించాలని ఆమె డాక్టర్లకు, నర్సులకు విజ్ఞప్తి చేశారు. రోగులు డాక్టర్లను నమ్ముకుని ఆసుపత్రికి వస్తుంటారని వారి నమ్మకాన్ని వమ్ముచేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి హెల్త్ క్యాంప్‌లు మరిన్ని నిర్వహించాలని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శివరామ్, సత్యవతి, స్వప్న, ప్రమోద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మణి, రాఘవ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన



అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన విప్ ఎస్.ఎం ప్రభాకర్‌రావు,ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్‌లు

గన్‌ఫౌండ్రి, జనవరి 8 ప్రభాతవార్త: ప్రజా సమ్యసలను పరిష్కరించేందుకు గాను తన నిధులతో లక్షలాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వ విప్ ఎస్.ఎం.ప్రభాకర్‌రావు అన్నారు.ఆదివారం వీర్‌నగర్ లో నూతనంగా నిర్మాణం చేపడుతున్న కమ్యూనిటి హాల్ నిర్మాణా పనులకు నాంపల్లి నియోజకవర్గం బిఆర్ ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్‌తో కలిసి కమ్యూనిటిహాల్ నిర్మాణ పనులకు ఆయన శంఖు స్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.సిహెచ్.ఆనంద్‌కు మార్‌గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌ల్లో ప్రభుత్వ సహకారంతో అనేక అభివృద్ధిపనులను చేపట్టినట్లు తెలిపారు.

## తెలంగాణ భజరంగ్‌సేనా ఉపాధ్యక్షులుగా ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త నియామకం



అఫ్జల్‌గంజ్,జనవరి 8ప్రభాతవార్త: సమాజంలో నిరుపేదలకు సేవ కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నట్లు నూతనంగా తెలంగాణ భజరంగ్‌సేనా ఉపాధ్యక్షులుగా నియమితులైన ఎన్.ఆర్‌లక్ష్మన్‌రావు గుప్త పేర్కొన్నారు.తెలంగాణ భజరంగ్‌సేనా ఉపాధ్యక్షులుగా నియమితులుగా ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్తను రాష్ట్ర అధ్యక్షులు శివప్రసాద్ నియామక పత్రాన్ని అందచేశారు.అంతకు ముందు హన్‌మాన్‌చాలీ సా,పరాయణం చేశారు.ఈకార్యక్రమంలో భజరంగ్‌సేనా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో రామశతకం ఆవిష్కరణ



రామశతకం కావ్యావిష్కరిస్తున్న దృశ్యం

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 8, ప్రభాతవార్త : కూకట్‌పల్లిలోని భారత వికాసపరిషత్ ఛారిటబుల్ ట్రస్ట్, వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో బివిపి సత్సంగ్ హాలులో వివేకానంద 160వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం భువనవిజయం సాహిత్య రూపకం, హాస్యబ్రహ్మ డా.టి.శంకరనారాయణ రచించిన రామశతకం కావ్యావిష్కరణ జరిగాయి. తెలంగాణ అధికార భాషా సంఘం అధ్యక్షులు మంత్రి శ్రీదేవి ముఖ్య అతిథిగా, మాజీ శాసనమండలి సభ్యులు ఎం.రామచంద్రరావు ఆవిష్కర్తగా అశ్విని సుబ్బారావు అధ్యక్షులుగా మావుదూరి సూర్యనారాయణ మూర్తి సమీక్షకులుగా మరుమాముల దత్తాత్రేయశర్మ అంకితస్వీకర్తగా, సాధన నరసింహాచార్య సమన్వయ కర్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ తెలుగు భాషా సాహిత్యాలను పరిరక్షించడానికి, ధర్మయ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. హాస్యావధాని అయిన శంకరనారాయణ సీరియస్‌గా ఉండే రామశతకాన్ని రచించడం అభినందనీయమని, అందరూ తప్పక చదవవలసిన పుస్తకం అని కొనియాడారు. కాలాలు మారుతున్నా విలువలు మారవని, ఆ విలువలను ఇటువంటి శతకాల ద్వారా అందరికీ అందించాలని కోరారు.

## ఏపిలోనూ బిఆర్ఎస్ తిరుగులేనిశక్తిగా ఎదుగుతుంది

**దళిత మహిళా మండలి గౌరవ సలహాదారు టి.రమణయ్య**

హైదరాబాద్, జనవరి 8,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో అద్భుతమైన పాలన అందిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఏపీలోనూ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని దళితమహిళా మండలి గౌరవ సహాదారు టి.రమణయ్య అన్నారు. ఇందిరానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సిఎం కెసిఆర్ చాలా చక్కగా తీర్చిద్దారని ..ఏపీలోనూ పాలన అందించడానకి కృషి జరుగుతుందన్నారు. తెలంగాణలో దళితబంధు, రైతుబంధు, కళ్యాణలక్ష్మీ, ఆసరా వంటి పథకాలు ప్రజలకు దగ్గరగా చేరువయ్యాయన్నారు. దళితులకు సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీని దేశవ్యాప్తంగా బలోపేతం చేయడం కోసం ఆయన చేస్తున్న కృషి దళితజాతి అండగడా ఉంటుందన్నారు.అలాగే ఆంధ్రప్రదేశ్‌లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, సభ నిర్వహాణకు ఏపి బిఆర్ఎస్ అద్యక్షులు తోట చంద్రశేఖర్ ,చింతల పార్థసారథి, రావలే కిశోర్‌బాబులు చర్యలు చేపడుతున్నారని పలవురు వైఎస్సార్‌సిపి నేతలు బిఆర్ఎస్ పార్టీని సపోర్టు చేస్తున్నారని ఇది మంచి పరిణామమని రమణయ్య పేర్కొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి అన్నివిధాల కృషి చేస్తా : ఎమ్మెల్యే వివేకానంద

పేట్‌బషీరాబాద్,జనవరి 8 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం జర్నలిస్టుల సంక్షేమానికి అన్నివి ధాల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు ముక్కర్ల లాలయ్య, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయసింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్, కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షుడు పురుషోత్తం, మేడ్చల్ మండల అధ్యక్షుడు జనార్ధన్ శ్రీరాములు, రత్నం, కృపాకర్, తిరుపతి, సింహాచలం, హరేరామ్ తదితరులు పాల్గొన్నారు.

## పరుచూరిబ్రదర్స్‌కు 'ఎన్టీఆర్ విశిష్ట రచనా పురస్కారం

చిక్కడపల్లి, జనవరి 8 ప్రభాతవార్త: 'సాంస్కృతికబంధు' సారిపల్లి కొండలరావు సారధ్యంలో, యువకళావాహిని ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాతనట సార్వభౌమ ఎన్టీ.రామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా 'స్టార్‌రైటర్స్' పరుచూరిబ్రదర్స్ పరుచూరి వెంకటేశ్వరరావు, పరుచూరి గోపాలకృష్ణకు 'ఎన్టీఆర్ విశిష్ట రచనా పురస్కార ప్రదానం' కార్యక్రమాన్ని 11న నగరంలోన రవీంద్రభారతిలో నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధ్యక్షుడు, వ్యాఖ్యానవాచస్పతి లంకా లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శి జి.మల్లికార్జునరావు వివరించారు. డాక్టర్ అక్కినేని నాటకకళాపరిషత్ అధ్యక్షుడు సారిపల్లి కొండలరావు అధ్యక్షతన జరిగే ఈ ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి హాజరై సత్కరిస్తారని, కార్యక్రమంలో ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ అధ్యక్షుడు జి.ఆదిశేష గిరిరావు, ప్రముఖ రాజకీయవేత్త, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వర రావు, ప్రముఖ సినీ దర్శకులఉ బి.గోపాల్, రామరాజు ఫౌండేషన్ అధినేత డాక్టర్‌రామరాజు శ్రీనివాసరావు, ప్రముఖ సినీనటి శివపార్వతి, అంతర్జాతీయనటులు గుమ్మడి గోపాలకృష్ణ, ప్రగ్మా హాసిటల్స్ అధినేత డాక్టర్ వంశీ మోహన్, పద్యరత్న సమర్పకులు డాక్టర్‌వెనిగెళ్ళ రాంబాబు, ఎస్వీ.రామారావు తదితరులు పాల్గొంటారన్నారు. గాయనీ మణిశాస్త్రి నిర్వహణలో 'నందమూరి నాయికలు-నవరస గీత మాలికలు' పేరుతో గాయనీ గాయకులు డివి.మిత్ర, సురేఖామూర్తి, వినోద్‌బాబు గానం చేస్తారన్నారు.

## అపార్ట్‌మెంట్ వాసుల అభివృద్ధికి తనవంతు కృషి : ప్రభుత్వవిప్ గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 8, ప్రభాతవార్త : వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అదనపు గదులను ఆదివారం ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్పోరేటర్ మాధవరం రోజాదేవి రంగారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందనగర్ అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ వారి కార్యాలయంలో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అదనపు గదులను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఇవి గెస్ట్ రూములుగా వాడుకోవచ్చునని, కాలనీ వాసులకు ఎంతగానో ఉపయోగపడుతాయని, అన్ని హంగులతో సకల సౌకర్యాలతో గదులను నిర్మించడం చాలా అభినందించదగ్గ విషయమని అన్నారు. కాలనీ అభివృద్ధికి నావంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, జి.పెద్దభాస్కర్‌రావు, ఎన్.చంద్రకాంత్‌రావు, రాంచందర్, ఆపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ సభ్యులు వాసుదేవరావు, వెంకట్‌రావు, శ్రీనివాసులు, చెన్నాలు, శంకర్‌రావులు పాల్గొన్నారు.

## అంచెలంచెలుగా అభివృద్ధి పనులు



పురానాపూల్‌లో అధికారులతో కలిసి సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ సున్నంరాజ్‌మోహాన్

పురానాపూల్, జనవరి 8 ప్రభాతవార్త: కుల, మతాలకు అతీతకంగా డివిజన్ పరిధిలోని అంచెలంచెలుగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు పురానాపూల్ డివిజన్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ తెలిపారు.జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు,స్థానిక ప్రజలతో కలిసి చిన్నబజార్,గొల్లడికిడి,ఎస్.వి.నగర్, పార్ధివాడ,శివనగర్‌తదితర బస్తీలతోపాటు ప్రధాన రహదారులపై గుంతల మయంగా మారిన రహదారులపై నూతన రోడ్లను వేయాలని కోరారు. త్వరంలోనే బిటి రోడ్లు వేయనున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహాన్‌కు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు మజ్లీస్,శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కవులకు నిరంతర అధ్యయనం ఎంతో అవసరం

**మల్కాజ్‌గిరి-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ డా. ఏనుగు నరసింహారెడ్డి**



సత్యవాక్కులు గ్రంథావిష్కరణ కావిస్తున్న నరసింహారెడ్డి, రాజారావు, సత్యవీణ, సీతలక్ష్మి

రవీంద్రభారతి, జనవరి 8 ప్రభాతవార్త : ఆధునిక కవిత్వం అనేక రూపాల్లో అనేక విధాలుగా రాస్తున్నారని, వీటిని ప్రక్రియలు అనకుండా ఫామ్స్ కవిత రూపాలనాలని, అన్ని ప్రక్రియల్లో రాయగలం అనుకోవడం కవులకు సరైంది కాదని, కవిత్వాన్ని రాసేవారు నిరంతరం అధ్యయనం ఎంతో అవసరమని ప్రముఖ కవి, మల్కాజ్‌గిరి-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టరు డా. ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో దర్పణం సాహిత్య వేదిక ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సంస్థ అధ్యక్షుడు డా. రాజారావు సూర్యప్రకాష్ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. ఏనుగు నరసింహారెడ్డి హాజరైన ఇతర అతిథులు చీదెళ్ల సీతలక్ష్మి, ఎం.సంతోష్, హరికృష్ణ, రవికుమార్, చంద్రప్రకాష్ గుప్తా, మనోహర్‌రెడ్డి, వెంకటస్వామి, గోపాల్, రాజశ్రీ, బ్రహ్మానందం తదితరులతో కలిసి కవయిత్రి మొండ్రేటి సత్యవీణ ఆధునిక లఘు కవితా ప్రక్రియల్లో రచించిన సత్యవాక్కులు గ్రంథ ఆవిష్కరణ కావించి సత్యవీణ రానున్న రోజుల్లో మరిన్ని మంచి కవిత్వాన్ని అందించాలని, సత్యవాక్కులు గ్రంథం చాలా బాగుందని ప్రశంసించారు. డా. రాజారావు అధ్యక్షోపన్యాసంలో దర్పణం సాహిత్య వేదిక కొత్త కవులను ప్రోత్సహిస్తూ వారి కవితలను మెరుగుదిద్దుతూ ప్రచురణకు మార్గదర్శకంగా ఉంటుందని, అదే పరంపరలో నేడు సత్యవీణ రచించిన సత్యవాక్కులు గ్రంథావిష్కరణకు సహకరించామని పేర్కొన్నారు. అనంతరం కవి, రచయిత డా. దీపక్‌న్యాతి పుస్తక సమీక్ష కావించారు.

## కేంద్రం అవలంభిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలి

**ఏఐకేఎంఎస్ ప్రధాన కార్యదర్శి విజ్జుకృష్ణ**



రాష్ట్ర సదస్సునుద్దేసించి ప్రసంగిస్తున్న విజ్జుకృష్ణ

ధర్నాచౌక్, జనవరి 8, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని ఏఐకేఎంఎస్ ప్రధాన కార్యదర్శి విజ్జుకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో సీఐటీయూ, రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై విజ్జుకృష్ణ మాట్లాడుతూ మోడీ కార్పోరేట్ విధానాల వల్ల కార్మికులు, రైతులు, వ్యసాయ కార్మికుల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. బడా పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చాలని చూస్తోందని ధ్వజమెత్తారు. రైతాంగ పోరాటంతో మూడు వ్యవసాయ చట్టాలను రద్దుచేస్తున్నట్లు ప్రకటించినప్పటికీ, దొడ్డిదారిలో వాటిని అమలు చేసేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఏప్రిల్ 5న ఢిల్లీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ రాష్ట్ర సదస్సుకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు జి.నాగయ్య, తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు పోతినేని సుదర్శన్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఏఐఏడబ్ల్యూయూ జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబా, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి టి.సాగర్, నాయకులు ఆర్.వెంకట్రాములు, సారంపల్లి మల్లారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డి, ఎస్.రమ, పద్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రినగర్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభం

పేట్‌బషీరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి గాయత్రినగర్ పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను, హోమియో మెడికల్ క్యాంపును ఆదివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. మెడికల్ క్యాంపుకు సహకారం అందించిన డాక్టర్ కేర్ హోమియోపతి వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సుమీర్‌సింగ్, సంజీవరెడ్డి, సుభాష్, శ్రీదేవి, రాజు, బ్రిజేస్‌జా,రామకృష్ణ,శర్మ,వార్డు సభ్యులు సుధాకర్ గౌడ్, ఇందిరారెడ్డి, నాయకులు కుంట సిద్ధిరాములు, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి శాంతి,ప్రేమ అందించాలి : శ్రీగణేష్

కంటోన్మెంట్, జనవరి 8 ప్రభాతవార్త: నేటి సమాజానికి శాంతి, ప్రేమను, అందించాలనే గొప్ప సంకల్పం యేసు క్రీస్తుకు ఉందని కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు ఎన్.శ్రీగణేష్ తెలిపారు. తిరుమలగిరి యూత్ అసోసియేషన్ నాయకుడు శ్రీకాంత్ బృందం ఆధ్వర్యంలో ఆదివారం 7వ వార్డు తిరుమలగిరిలో నిర్వహించిన క్రిస్మస్ క్రిబ్ కింగ్స్ ఫెస్టివెల్ ఉత్సవాల్లో పాల్గొని ఆయన ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.